విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 12 ఏప్రిల్, 2025 — 8 పేజీలు

ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట: ఒంటిమిట్టలోని శ్రీకోదండ రామాలయానికి సుమారు రూ.6.60కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను, పెన్నా సిమెంట్స్ అధినేత శ్రీ ప్రతాప్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో కూడి శుక్రవారం నాడు విరాళంగా అందించారు. దాదాపు 7 కేజీల బంగారంతో తయారు చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు లకు దాత అందించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు.

నిబంధనలతో మాకేం పని..

- కాంట్రాక్ట్ పోస్టులో రెగ్యులర్ ఉద్యోగి భర్తీకి యూనియన్ లీడర్లు ఒత్తిడి
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమన్న జిజిహెచ్ సిబ్బందికి బెదిరింపులు

విశాలాంధ్ర-కడప బ్యూరో: నిబంధనలతో మాకు అవసరంలేదు. మేము చెప్పింది చేయండి. ఆ పోస్టులో మేము చెప్పినవారిని వేయండి అంటూ యూనియన్ నాయకులు అధికారులపై ఒత్తిడి తెస్తున్న తీరు రిమ్స్‌లో చోటు చేసుకుంది. కడప గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిమ్స్ నందు ఫార్మసీ గ్రేడ్ బి2 ఫార్మసీ కాంట్రాక్ట్ పోస్టులో రెగ్యులర్ ఉద్యోగిని నియమించమని వారు ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. రెగ్యులర్ ఉద్యోగిని నియమిస్తే జీతాలు సమస్య ఎదురవుతుందని తర్వాత భవిష్యత్తులో కాంట్రాక్టు ఉద్యోగి జాయిన్ అయితే రెగ్యులర్ ఉద్యోగస్తుని బయటికి వెళ్లాల్సి వస్తుందని, నిబంధన ప్రకారము కాంట్రాక్టు ఫార్మసీ పోస్టులో రెగ్యులర్ ఉద్యోగులకు పోస్టింగ్ లేదా బదిలీ ఇచ్చుట నిబంధనలకు విరుద్ధమని రిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ వారికి చెప్పినా సంతృప్తి చెందని పైరవీ కారులు, అధికార పార్టీ పేరుతో చలామణి అవుతున్న కొందరు యూనియన్ నాయకులు చివరికి బెదిరింపు ధోరణికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎపిఎంయస్ ఐడిసి) సెంట్రల్ డ్రగ్ స్టోర్ నందు వియన్ పల్లి పిహెచ్‌సి నుండి డిప్యుటేషన్‌లో పనిచేసే ఉద్యోగి తన మాతృ శాఖకు వెళ్ళేందుకు సరెండర్ అయ్యారు. సరెండర్ అయిన ఉద్యోగి

2లో

కల్యాణం.. వైభోగం

ఒంటిమిట్ట శ్రీకోదండరాముడి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా హాజరైన భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తన్మయత్వంతో తిలకించారు. రాములవారి కల్యాణానికి సంబంధించి సీతమ్మవారి కోరికను శాస్త్రరీత్యా తెలిపే కాంతకోరిక కార్యక్రమాన్ని 6గంటలకు వేదిక మీద అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 6.30గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. రాత్రి 7గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం ప్రారంభమైంది. - విశాలాంధ్ర-ఒంటిమిట్ట

2లో

'జై శ్రీరామ్' నినాదమే ప్రతిధ్వనించాలి

- ఒంటిమిట్టలోనూ త్వరలో అన్నప్రసాదం ప్రారంభం
- శ్రీరాముడు పవిత్ర కుటుంబ సంబంధాలకి ఆదర్శం
- శ్రీరాముని వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

..వార్త మెయిన్‌లో

శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప భారతీయ సంఘ సంస్కర్త

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘసంస్కర్త అని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అన్నారు. అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, పుష్పగుచ్చాలతో ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘ సంస్కర్త అని, ఆయన 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. ఆయన దళితులు, మహిళల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడారు.

2లో

తాటి ముంజలు వచ్చేశాయ్..

విశాలాంధ్ర-పులివెందుల: వేసవి రాగానే గుర్తుకు వచ్చేవాటలో తాటి ముంజలు ఒకటి. సమయం సందర్బం రావడంతో అవి మార్కెట్‌లో దర్శనమిస్తున్నాయి. ప్రకృతి పరంగా లభించే పండ్లలో తాటి ముంజలు ఒకటి. వీటిని చూస్తే ఎవరికైనా తినాలనిపిస్తుంది. వీటి వల్ల సగటు మనిషికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ముఖ్యంగా వేసవిలో మనిషి శరీరంలో వేడిమిని తగ్గించేందుకు తాటి ముంజలు ఎంతో దోహదపడతాయి. వీటి సంతతి ఎక్కువగా నదీపరివాహక ప్రాంతాలు, వంకలు, వాగులలో కనిపిస్తుంది. వేసవిలో వీటి వల్ల చిరువ్యాపారులకు

2లో

మంగతాయి జూదం!

- గ్రామాల సరిహద్దులే వేదిక
- రెండు విడతలుగా ఆట
- డీజీపీకి ఫిర్యాదు చేసే యోచన

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కమలాపురం మండలం తురకపల్లె, వీరపునాయునిపల్లె మండలం తలపనూరు గ్రామాల మధ్య భారతి సిమెంటు పరిశ్రమ రైల్వేగేటు సమీపంలోని గుట్టల్లో మంగతాయి జూదం కొన్ని రోజులుగా కొనసాగుతున్నట్లు

2లో

తాటి ముంజలు వచ్చేశాయ్..

కొన్నాళ్ల పాటు ఉపాధి లభిస్తుంది. తాటిచెట్టు పండ్లలోని జెల్లీ వంటి గుజ్జును సూచిస్తాయి. వేసవి కాలంలో విస్తృతంగా లభించే ఈ పండ్లు శరీరానికి చల్లదనాన్ని అందించి, ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి. వీటి ఉపయోగాలు, ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. తాటి ముంజల్లో అధిక నీటి శాతం ఉండటం వల్ల, వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, వడదెబ్బను నివారించడంలో సహాయపడతాయి.. జీర్ణక్రియ మెరుగుదల: ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల, జీర్ణక్రియను మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ పెంపు: విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటం వల్ల, తాటి ముంజలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. బరువు నియంత్రణ: తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి ఉండటం వల్ల, ఈ పండ్లు ఆకలిని తగ్గించి, బరువు నియంత్రణలో సహాయపడతాయి. చర్మ ఆరోగ్యం: తాటి ముంజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, చర్మానికి ఆరోగ్యాన్ని అందించి, వేడితో సంభవించే చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. తాటి ముంజల్లో విటమిన్ ఏబీసీ పొటాషియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. 100గ్రాముల తాటి ముంజల్లో సుమారు 43 కేలరీలు మాత్రమే ఉంటాయి. తాటి ముంజలను పైన ఉన్న పల్చని పొరతోనే తినడం ఆరోగ్యానికి మంచిది. ఆ పొరలో కూడా అనేక పోషకాలు ఉంటాయి. మొత్తానికి, తాటి ముంజలు వేసవి కాలంలో శరీరానికి చల్లదనాన్ని అందించి, ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనం కలిగిస్తాయి. తాటి నుంచి కల్లు తీస్తారు. ఈ తాటి కల్లు కూడా శరీరంలోని వేడిమిని తగ్గిస్తాయి. ఇప్పటికీ తాటికల్లు అక్కడక్కడ లభిస్తుంది. తాటి బెల్లం కూడా తయారు చేస్తారు. షుగర్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా తాటి బెల్లాన్ని ఉపయోగిస్తారు. చెట్ల ఉపయోగాలు కూడా తెలుసుకుందాం. ఒకప్పుడు ఇంటికి తాటి దంతెలను ఉపయోగించేవారు. ఇవి వంద సంవత్సరాలు గడచినా చెక్కుచెదరవని పెద్దలు చెబుతున్నారు. చిన్నచిన్న వాగుల్లో ఇవతలి గట్టు నుంచి ఆవలికి చేరుకునేందుకు తాటి మొద్దులు వినియోగిస్తారు. పూర్వపు రోజుల్లో తాటి మట్టలను నివాసాలుగా ఉపయోగించేవారు. వీటిని పూరి గుడిసెలు అని అంటారు. ఇలా ఎన్నో ప్రయోజనాలన్న తాటి వృక్ష సంపద రోజురోజుకు తగ్గుతూ వస్తోంది. కారణాలు ఏమైనా తాటివృక్ష సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

మంగతాయి జూదం!

తెలుస్తోంది. ఎర్రగుంట్లకు చెందిన పలువురు యువకులతో పాటు నాపరాయి పరిశ్రమల యజమానులు కొందరు ఈ జూదంలో పాల్గొనుచున్నట్లు సమాచారం. రోజుకు రెండు విడతలుగా అక్కడికి చేరుకొని మంగతాయి జూదంలో పాల్గొనుచున్నట్లు తెలిసింది. 10 నుండి 15మంది ద్విచక్ర వాహనాల్లో వెళుతున్నట్లు సమాచారం. రోజుకు రూ. 4లక్షల మేర ఆట కొనసాగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో అసాంఘీక కార్యకలాపాలు జోరందుకున్న నేపథ్యంలో ప్రధానంగా యువత పెడదారి పట్టి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. అప్పుల నుంచి బయట పడేందుకు దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతుండడం ఆందోళన కలిగించే అంశం. పోలీసులు జూదాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జూదాల నిర్వహణపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేయాలని పలువురు భావిస్తున్నారు.

సబ్ యూనిట్ ప్రసాద్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాయచోటి: ఎన్జీవో హోమ్ రాయచోటి నందు సబ్ యూనిట్ ఆఫీసర్ గా రాయచోటిలో పని చేస్తున్న ఏపీ యన్ జిజివో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్ ముద్దనూరు పిహెచ్ సి వైస్సార్ కడప జిల్లాకు సిహెచ్ వో గెజిటెడ్ గా ప్రమోషన్ పొంది బదిలీ అవుతున్న సందర్భంగా డీ.వెంకటేశ్వర్ రెడ్డి ఏపీయన్ జివో రాయచోటి తాలుకా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మాజీ రాయచోటి అధ్యక్షులు వేణుగోపాలరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, దేవేంద్ర, జిల్లా సహాధ్యక్షులు తిమ్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు, మానవత చైర్మన్లు శివ గంగిరెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, లక్కిరెడ్డిపల్లి తాలూకా అధ్యక్షుడు బలరామరాజు కార్యదర్శి విశ్వనాథ్, రాయచోటి సహాధ్యక్షులు మహాదేవ, కార్యవర్గ సభ్యులు, వైద్య ఆరోగ్య శాఖ సిఎచ్ వో నారాయణ యాదవ్, సన్మానం చేసారు.

అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

మొదటి పేజీ తరువాయి..

- వేలాదిగా హాజరైన భక్తులు

- భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ

ముందుగా భగవత్ విజ్ఞాపనం, సభ అనుజ్ఞ, లోక కళ్యాణం కోసం సంకల్పం చేయించారు. కళ్యాణంలో ని పదార్థాలన్నీ భగవంతుని మయం చేసేందుకు పు ణ్యాహవచనం నిర్వహించారు. ఆ తరువాత రక్షాబంధ నం, యజ్ఞోపవీతధారణ, వరప్రేశనం (కన్యావరణం), మధుపర్కార్చనం చేశారు. మహాసంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతారామచంద్రుల ప్రవరలను చదివారు. రాములవారి వంశస్వరూపాన్ని స్తుతించా రు. అగ్నిప్రతిష్టాపన తరువాత సీతా రాముల తల మీద జీలకర్ర, బెల్లం ఉంచి శాస్త్రోక్తంగా కల్యాణ వేడుక నిర్వహించారు. తరువాత మంగళాష్టకం, చూర్ణిక పఠించి, మాంగళ్యసూత్ర పూజ, మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేపట్టారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహాదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తయింది.

వైభవంగా శ్రీ సీతారాముల ఉత్సవర్ల శోభాయాత్ర

స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర ఆలయం నుండి కల్యాణవేదిక వరకు వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్ర వేడుకగా సాగింది. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్‌లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు.

భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ

కల్యాణవేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తులందరికి శ్రీవారి సేవకులు తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె. శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలతో మాకేం పని..

మొదటి పేజీ తరువాయి..

జిల్లా లోని పిహెచ్‌సిలో పోస్టులు ఖాళీగా ఉన్న కూడా పల్లెల్లో పోయి డ్యూటీ చేయుటకు ఇష్టం లేక రిమ్స్ జనరల్ హాస్పిటల్‌కు బదిలీ కావాలని ప్రయత్నించి యూనియన్ వారితో ఒక రేటు మాట్లాడుకుని ప్రయత్నాలు మొదలుపెట్టారని సమాచారం .యూనియన్ వారు సొంత లాభం ఆలోచించి రిమ్స్ సూపరింటెండెంట్ సంప్రదించగా కాంట్రాక్ట్ పోస్ట్ లో రెగ్యులర్ ఉద్యోగిని నియమించడం కుదరదని, డిపార్ట్మెంట్ నియమ నిబంధనలకు విరుద్ధమని చెప్పినా సదరు యూనియన్ లీడర్ సిబ్బందిని బెదిరించి జీతాలు, మిగతా ఏ సమస్యలనైనా డిఎంఇలో మాకు సహకరించే అధికారులు ఉన్నారు, డీఎంఈ ఇంకాపై స్థాయిలో మేము చూసుకుంటాము మీరు క్లారిఫికేషన్ రాయండి అని ఒత్తిడి చేయడం జరిగిందని రిమ్స్ లో చెప్పుకుంటున్నారు. రిమ్స్ సూపరింటెండెంట్ రిమ్స్‌లో మొత్తం ఫార్మసిస్టులు పోస్టులు 21, రెగ్యులర్ ఉద్యోగులు 11మంది పనిచేస్తున్నారని 10కాంట్రాక్ట్ ఫార్మసిస్ట్ పోస్టులకు 9మంది పని చేస్తున్నారని, ఇటీవల ఒక కాంట్రాక్టు ఉద్యోగి రిజైన్ చేయడం వల్ల ఒక ఖాళీ ఏర్పడిన పోస్ట్ కాంట్రాక్ట్ పోస్ట్ మాత్రమే అని క్లారిఫికేషన్‌తో ఆర్‌డికి లెటర్ పెట్టడం జరిగింది.అయినా సంతృప్తి చెందని యూనియన్ నాయకులు నిబంధనలకు విరుద్ధమని చెబుతున్నా ఏకంగా కోర్టును ఆశ్రయించిన వివాదం ఉద్యోగ వర్గాల్లో ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇటీవల జిజిహెచ్ రిమ్స్‌లో పనిచేస్తున్న ఓ అధికారిని వివరణ కోరగా ఆయన తన వద్దకు యూనియన్ నాయకులు వచ్చి ఫార్మసిస్ట్ పోస్టును భర్తీ చేయాలని కోరగా ఆయన నిబంధనలకు విరుద్ధంగా తాము చేయమని, రిమ్స్‌లో కాంట్రాక్ట్ ఫార్మసిస్ట్ పోస్టులు కాళీ ఉన్నాయి. ఆ పోస్టులను కూడా స్టాఫ్ సెలక్షన్ కమిటీ కలెక్టర్ ఆధ్వర్యంలో భర్తీ చేయాలన్నారు. కాంట్రాక్టు ఫార్మసిస్ట్ పోస్ట్ లో రెగ్యులర్ ఉద్యోగిని భర్తీ చేయలేమన్నారు. ఇదే అంశంపై జిజిహెచ్ రిమ్స్ సూపరింటెండెంట్ వివరణ కోసం పలుమార్లు చరవాణి ద్వారా ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు.

మహిళలకు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దేశవ్యాప్తంగా ఉన్న మహిళలకు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయడం తో పాటు దేశవ్యాప్త ఒకే హెల్ప్‌లైన్ నెంబర్ కేటాయించడంతో పాటు ప్రత్యేక భద్రత కల్పించి అన్ని రంగాలలో పురుషులతో పాటు సమాన హోదా కల్పించాలని రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు డి మాండ్ చేశారు. స్ఫూర్తి దాత, బడుగు బలహీన వర్గాలకు మార్గదర్శి, బాలికలకు విద్యాజ్యోతి, అణగారిన ప్రజలకు ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సంధర్భంగా దువ్వూరు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండి యా జిల్లా నాయకులు అజయ్ బాబు, రైతు సంఘాల సమన్వయ వేదిక కన్వీనర్ వీరనారా యణ రెడ్డితో పాటు విధ్యార్థులు పాల్గొన్నారు.

షాకీర్‌కు ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సోమలరాజు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ మదర్‌థెరిస్సా దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్‌కు ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డును అందజేశారు. షాకీర్ హుస్సేన్ దివ్యాంగుల అభివృద్ధికి సహకరిస్తూ వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నారు. తాను దివ్యాంగులకు చేస్తున్న సేవలను గుర్తించి ఏపిజే అబ్దుల్ కలాం నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డును చిత్తూరులో అవార్డును ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ సంధర్భంగా పలువురు దివ్యాంగులు షాకీర్‌కు అభినందనలు తెలియజేశారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

- టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కృష్ణాలయ ప్రాంగణంలోని ఆయన కార్యాలయంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధభ్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లం రవిశంకర్, నాగ మునయ్య యాదవ్, సుబ్రమణ్యం యాదవ్, మాడిశెట్టి ప్రతాప్, రంగన్న, సుబ్బరాయుడు, ఏసునాథ రెడ్డి, సంజీవ, బుర్రి రాఘవయాదవ్, మల్లెల వెంకటసుబ్బయ్య యాదవ్ పాల్గొన్నారు.

మదనపల్లె పురపాలక సంఘము

ఈ- ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం.1394/E1/2025 తేది: 11-04-2025

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	నిధులు	టెండర్ ఐ.డి.లు	పనుల అంచనాల మొత్తము
1	పురపాలక సాధారణ నిధులు (49 పనులు)	798579, 798604, 798623, 798639, 798662, 798705, 798731, 798738, 798861, 798866, 798874, 798880, 798888, 798900, 799021, 799027, 799031, 799038, 799043, 799053, 799058, 799064, 799075, 799092, 799100, 799103, 799106, 799109, 799111, 799113, 799116, 799120, 799123, 799163, 799165, 799166, 799167, 799168, 799170, 799171, 799172, 799174, 799176, 799177, 799178, 799179, 799180, 799181 & 799182	రూ. 126.58 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరములు కొరకు e-procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస.నెం.1

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 09-04-2025 11:00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 25-04-2025 11:00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 25-04-2025 11:15 AM

షరతులు: ఏ కారణం తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనలు

- జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్: రాజ్యాంగ విరుద్ధ వర్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 12న ఆందోళనకు సీపీఐ చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు సూచించిన సవరణలను పరిగణనలోకి తీసుకోకుండా వివాదాస్పద చట్టాన్ని అర్ధరాత్రి సమయంలో మోదీ ప్రభుత్వం ఆమోదింపజేయిం చిందని, ఇందుకోసం పార్లమెంటు ఉభయ సభలను బుల్డోజ్ చేసిందని సీపీఐ విమర్శించింది. మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ.... దేశాన్ని మతం పేరిట విభజించేందుకు స్పష్టమైన ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టింది. విభజించి పాలించు విధానాన్ని అనుసరిస్తూ మైనారిటీ వ్యతిరేక రాజకీయాలను అవలంభిస్తున్నట్లు మోదీ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. బడా గుత్తేదారుల కోసం భూ సేకరణ లక్ష్యంగా సాగే ప్రయత్నమే ఇదని దుయ్యబట్టింది. వక్స్ బిల్లుపై చర్చ సమయంలో వక్స్ బోర్డు డబ్బును మైనారిటీల సాధికారత కోసం వినియోగిస్తామని బీజేపీ నేతలు బూకటపు హామీలు ఇచ్చారని చెబుతూ... మౌలానా ఆజాద్ స్కాలర్‌షిప్ పథకాల కింద మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌ను ఆపేయడాన్ని సీపీఐ ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఇక చర్చి, క్రైస్తవ మైనారిటీల వ్యవస్థలు, ఆస్తులను లక్ష్యంగా చేసుకుంటే ఆశ్చర్యం లేదని వ్యాఖ్యానించింది. దేశ ఐక్యతకు, రాజ్యాంగంలో మత స్వేచ్ఛకు హామీనిచ్చే నిబంధనలకు విఘాతం కలిగిస్తూ మైనారిటీలు లక్ష్యంగా అమలవుతున్న విధానాలను ఎండగట్టాలని సీపీఐ పిలుపునిచ్చింది. మోదీ ప్రభుత్వ పద్ధతి చాలా ప్రమాదకరమని హెచ్చరించింది. వక్స్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేవలం నల్ల స్ట్రిప్పులతో నిరసన తెలిపినందుకు మూడు వందల మంది ముస్లింలకు యూపీ ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం.... మైనారిటీలను భయపెట్టడానికి కాకపోతే మరెందుకని ఆక్షేపించింది. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు వ్యతికిస్తూ ఈనెల 12న ఆందోళనను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, కేసీబాదుల్లా, వెంకట్రాముడు పాల్గొన్నారు.

మూలకు 'నటభూషణ' బిరుదు ప్రదానం

- జింకా సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి నాటక రంగానికి చేసిన సేవలను గుర్తించి చదువుల సాహిత్య కళావేదిక మరియు బాల సాహిత్య సాంస్కృతిక సేవా సమితి వారు 2025 ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం ఉదయం మూలకు 'నటభూషణ 'బిరుదు ప్రధానం చేయడం అభినందనీయమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ సందర్భంగా జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కవిగా, రచయితగా, విమర్శకునిగా, నాటక కర్తగా, నటునిగా, నాటక దర్శకునిగా మల్లికార్జున రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, హరిశ్చంద్రుడు, భీముడు, దుర్యోధనుడు, శ్రీకృష్ణదేవరాయలు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, భవాని శంకర్ మొదలైన అనేక పాత్రలను జనరంజకంగా పోషించి ప్రేక్షకాదరణ పొందారని అన్నారు. ఆయన 2015లో నంది నాటకోత్సవాలకు న్యాయమూర్తిగా వెళ్లారని, 2023లో మల్లికార్జున రెడ్డి రచించిన పరిశోధనా గ్రంథం 'నాటక వికాసం 'ఉత్తమ నాటక విమర్శ గ్రంథంగా నంది అవార్డు సాధించిందని,సామాజిక ప్రయోజనాన్ని ప్రాణవాయువుగా మలచి మల్లికార్జున రెడ్డి రచించిన యమసభ,నిత్య శంకితులు, అనురాగ స్పర్శ, విలువలు మారుతున్నాయ్ నాటికలు ప్రదర్శింపబడి ప్రేక్షకాదరణ పొందాయని అన్నారు. ఆయన తెలుగు నాటకంపై అనేక జాతీయ సదస్సులను నిర్వహించారని, మరెన్నో జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో నాటక సంబంధమైన ఉత్తమ పరిశోధన పత్రాలను సమర్పించారని అన్నారు. నటునిగా ఉంటూ వందలాదిమంది నటులను సత్కరించిన ఘనత ఆయనదేనన్నారు. 'నటభూషణ' బిరుదును స్వీకరించబోతున్న సందర్భంగా మల్లికార్జున రెడ్డికి వైయస్సార్ జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని, గౌరవ సలహాదారులు డాక్టర్ పి సంజీవమ్మ,అలపర్తి పిచ్చయ్య చౌదరి, ఉపాధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంత రావు, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శులు భూమి రెడ్డి స్వరూపారాణి, డాక్టర్ పొదిలి నాగరాజు, కోశాధికారి డాక్టర్ రెడ్డి శేఖర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వి సాయి ప్రసాద్, డాక్టర్ అనుగూరు చంద్రశేఖర రెడ్డి, డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, డాక్టర్ పాలెం వేణుగోపాల్, డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ తుమ్మలూరు సురేష్, డాక్టర్ సిద్ధ మూర్తి రాజగోపాల్ రెడ్డి,డాక్టర్ కోడూరు స్వతంత్ర బాబు అభినందనలు తెలియజేశారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శం

- యస్‌టీయు జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మహాత్మ జ్యోతి రావు పూలే కుల వివక్షతపై ఎన్నో పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి ప్రతి మహిళకు ఉన్నతమైన చదువులు చదవాలనే లక్ష్యంతో పూలే తమ పూర్తి జీవితం విద్యా కోసం త్యాగం చేశానని యస్‌టీయు జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాషా అన్నారు, కడప నగరంలోని పాత బస్టాండ్ లో నూతనంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొని పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ పూలే పోరాటాల ఫలితంగానే బడుగు బలహీన వర్గాలకు వారి వారి హక్కులు రావడం జరిగిందని అన్నారు. అదేవిధంగా దేశంలో కుల వివక్షతను రూపుమాపడం జరిగిందని, మహిళలకు విద్యాపరంగా అనేక అవకాశాలు కూడా రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.టీ.యు రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవ రెడ్డి, నగర అధ్యక్షుడు సాదిక్ అలి, జిల్లా మున్సిపల్ కన్వీనర్ అనిల్ కుమార్, సీనియర్ నాయకులు రమణమూర్తి, రాజగోపాల్ రెడ్డి, ఇస్మాయిల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే

- మాసా కోదండ రామ్, రాష్ట్ర అధ్యక్షులు, బిసి సంక్షేమ వేదిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కడప నగరంలోని పూలే సర్కిల్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించిన బి.సి. సంక్షేమ వేదిక, రాష్ట్ర అధ్యక్షులు, మాసా కోదండ రామ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒక వ్యక్తికి చదువు నేర్పితే... అది అతని సొంతం కోసమే.. అదే ఒక మహిళకి విద్య నేర్పితే.. పూర్తి కుంటుంబానికి నేర్పినటే.." అనే సూక్తిని ఆచరణలో చెపించిన మహాత్ముడు మహాత్మా జ్యోతిరావు పూలే...చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే. అన్నారు విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూడనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు, వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ వేదిక నేతలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గిరి చరణ్, కోయలకుంట్ల శ్రీనివాసులు, కడపజిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, ఉమామహేష్, విజయకుమార్, సాకేత్ రామ్, జలతోటి జయకుమార్, నాసర్, రామాంజనేయులు యాదవ్, ఖాసీం, ఓబయ్య, నరసింహులు పాల్గొన్నారు.

చౌక దుకాణాన్ని సీజ్ చేసిన అధికారులు

విశాలాంధ్ర-బద్వేలు: నియోజకవర్గ పరిధిలోని గోపవరం మండలం శిలంవారిపల్లి చౌక దుకాణాన్ని బద్వేలు డిప్యూటీ తాసిల్దార్ శివశంకర్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు షాపులో 4897 కేజీల బియ్యం128కేజీల చక్కెరను గుర్తించారు. చక్కెర బియ్యం వేరి యేషన్ రావడంతో వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ డిటి శివశంకర్ గోపవరం ఆర్ఐ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలోనే బడిఈడు పిల్లలను చేర్పిద్దాం

- యుటియఫ్ పిలుపు

విశాలాంధ్ర-చెన్నూరు: ప్రభుత్వ బడిలో బడిఈడు పిల్లలను చేర్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీరాజా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఆప్యాయత, మానవత్వపు పరిమళం, ఎదుటివారు కష్టాల్లో వుంటే సహాయపడటం, జట్టు తత్వం, ఎలాంటి పరిస్థితులునైనా ఎదుర్కొనే ధైర్యం, ఎదుటివారితో గౌరవంగా మెలగడం, సమాజంలో ఎలా జీవించాలో నేర్పించడం, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలనే స్పృహ ప్రభుత్వ బడి నేర్పిస్తుందని తెలిపారు. ప్రపంచీకరణ ప్రభావం అన్ని రంగాలతో బాటు విద్యారంగం మీద కూడా పడిందని విద్యారంగ బాధ్యతల నుండి ప్రభుత్వం క్రమంగా తప్పుకుంటోందని, చదువు సరుకుగా మారి లాభాలు అర్జించే సాధనమైందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలోనే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారన్నారు. కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలు అమలు చేయడమే తమ ప్రధాన కర్తవ్యంగా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని, అందుకు అనుగుణంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల సంఖ్య కుదింపు చేపడుతున్నాయని ఆరోపించారు. ప్రపంచ బ్యాంకు షరతులకు సంస్కరణల పేరుతో 3,4,5 తరగతుల విలీనం, ఒకే మీడియంగా ఇంగ్లీషు మాధ్యమం, విద్యాహక్కు చట్టాన్ని అడ్డు పెట్టుకుని చేసిన సర్దుబాటు కారణాలు ఈ సంస్కరణల ఫలితంగా ఉపాధ్యాయులు మిగులుగా మారుతున్నారని పేర్కొన్నారు. జాతీయ నూతన విద్యా విధానం-2020 పేరిట సాల్ట్ పథకం పడగనీడలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణల వల్ల రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పునాది బీటలు వారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో సంక్షోభం వచ్చినప్పుడల్లా ఆ సంక్షోభాన్ని నివారించడానికి "బడిని కాపాడుకుందాం", "విద్యా వికాస వేదిక", "ఊరిబడి ఊరిలోనే", "బడికోసం బస్సు యాత్ర" వంటి కార్యక్రమాలతో యుటియఫ్ ప్రజలను కూడగట్టి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునే పని గతంలో చేసిందన్నారు. సామాజిక స్పృహకలిగిన సంఘంగా, హక్కుల కోసం పోరాడుతూనే బాధ్యతలను నిర్వర్తించడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నదన్నారు. పాలకుల విధానాల ఫలితంగా ప్రభుత్వ ఊరి బడికి ముప్పు వచ్చిందని బడిలో చేరే పిల్లల సంఖ్య క్రమేపి తగ్గుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగం నెమ్మదిగా కనుమరుగయ్యే ప్రమాదంలో పడుతున్నదని, ప్రభుత్వ విద్యారంగం ఉంటేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ పిల్లలకు చదువు అందుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే కృషి యుటియఫ్ చేపడుతున్నదని తెలిపారు. ఆ కృషిలో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులను కలిసి ఒప్పించి బడిఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడులలో మాత్రమే చేర్పించే కార్యక్రమాన్ని ఉపాధ్యాయులందరూ తమ వంతు కర్తవ్యంగా నెరవేర్చాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ బడిని కాపాడుకోవడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి వీర నారాయణ, వీరశేఖర్, లక్ష్మయ్య, వెంకట ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

50శాతం వడ్డీ మాఫీ, 5శాతం రాయితీ

విశాలాంధ్ర-జమ్మలమడుగు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న ఆస్తి పన్ను మరియు ఖాళీ జాగా పన్ను బకాయిలు మొత్తం ఒకేసారి చెల్లించిన యెడల 50శాతం వడ్డీ మాఫీ, 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సం బంధించి మొదటి, రెండవ అర్ధ సంవత్సర ఆస్తిపన్ను ఏక మొత్తంగా చెల్లించిన యెడల 5% రాయితీని అని జమ్మలమడుగు మున్సి పల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమ డుగు పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అవ కాశం తేదీ 30.04.2025 వరకు మాత్రమే అని తెలిపారు. పురప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర-ముద్దనూరు: బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలన కొరకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సామాజిక సంస్కరణలు, మానవ హక్కులు, సమ సమాజ స్థాపన, మహిళల విద్యాభివృద్ధికి నాంది పలికిన మహాత్ముడని అన్నారు. వారి ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనపై ఉందని, సామాజిక సంస్కరణల నాంది పలికి, సామాజిక అసమానతల మీద పోరాటం చేసి మహాత్మా అని పేరు పొందినటువంటి మహనుభావుడన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే ఆదర్శ బాటలో మనమందరం నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగుడూరు రమేష్,గోపాల కృష్ణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడీ అచ్చేదిన్ అంటే ధరలు పెంచడమా ?

విశాలాంధ్ర-జమ్మలమడుగు: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలను ఉద్దేశించి అచ్చే దిన్ అంటే గ్యాస్, పె ట్రోల్, డీజిల్ ధరలను పెంచడం అచ్చే దిన్ అని అంటారా అని జమ్మలమడు గు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగం శివ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచడం పరిపాటి గా మారిందన్నారు. నరేంద్ర మోడీ ప్ర తి ప్రసంగంలోనూ దేశ ప్రజలను ఉద్దే శించి సబ్ కా వికాస్ అంటూ గొప్పలు చెప్పుకుంటూ ఉంటారని సబ్ కా వికా స్ అంటే నిత్యవసర ధరలు పెంచడమే నా అని ప్రశ్నించారు. 2014 కాంగ్రెస్ పాలనలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.410 ఉంటే బిజెపి ఎంపీలు రా ద్ధాంతం చేశారని, ప్రస్తుతం బిజెపి పాలనలో సిలిండర్ ధర ఏకంగా రూ.853గా ఉందన్నారు. ప్రస్తుత వం టగ్యాస్ ధరలు చూసి గృహిణులు వం టగదిలోకి పోవాలన్న, గ్యాస్ స్టవ్ వెలి గించాలన్న భయపడే పరిస్థితులు ఉన్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. పదేపదే మహిళల కంట కన్నీరు ఒలికించడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మం చిది కాదని హితవు పలికారు. పెంచిన వంటగ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిం గం శివ మోహన్ రెడ్డి డిమాండ్ చేశా రు. పెట్రోల్ డీజిల్ ధరలు దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాట్ పెట్రోల్‌పై 33శాతం, డీజిల్‌పై 22.2 5% భారతదేశంలోనే అత్యధికం గా ఉన్నాయన్నారు. పెట్రోల్, డీజిల్ పై విధించే అదనపు వ్యాట్, రోడ్ సెస్ లను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

బిజెపి జెండా ఆవిష్కరణ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలో వెలుగల్లు కలిచెర్ల గ్రామాలలో శనివారం భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కర్ణ కార్యక్రమాన్ని మండలంలోని బిజెపి కార్యకర్తలు విజయవంతం చేయాలని మండల అధ్యాచుదు లక్ష్మి నారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి చలపల్లి నర్సింహ రెడ్డి పాల్గొంటారని కలిచెర్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమం తరువాత మండలంలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి అక్కడ డాక్టర్ పనితీరు, పరిశుభ్రత గురించి పరిశీలిస్తరని ఆయన తెలిపారు మండలంలోని కార్యకర్తలు నాయకులు మరియు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక విప్ల వకారుడు భారతీయ సమాజంలో నిస్స హాయులుగా మిగిలిన సామాజిక వర్గాల వారి కోసం తాను జీవితాంతం పాటుప డిన త్యాగశీలి అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కొనియాడారు.జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా శు క్రవారం ఉదయం జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, ఐకమత్యం మానవ త్వంతో కూడిన సమాజాన్ని కోరుకున్నార న్నారు. కుల వివక్షను ఎదిరించి బహుజ నుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రస రింపచేసిన క్రాంతిజ్యోతి పూలే అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర జోగినేని మణి, పిసిఎస్ బ్రదర్స్ పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, ముద్ద పోలు రామసుబ్బయ్య, నగిరిపాటి మహే ష్, మర్రి రెడ్డెయ్య, నాగోలు అమర్ నాథ్, కనుపర్తి శంకరయ్య, దాసరి వీరేంద్ర, వరికూటి నాగరాజు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా చి ట్వేల్ రోడ్డులోని గవర్నమెంట్ ఆసుపత్రి సమీపంలోని జ్యోతిరావు పూలే విగ్రహాని కి మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమరాల రాజశేఖర్, వారి కమిటీ సభ్యులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, సిపిఐ నాయకులు తదిత రులు కలిసి పూలమాలవేసి నివాళులు అ ర్పించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఆయన సేవలు చిరస్మరణీ యం అని కొనియాడారు. పూలే జరిపిన సామాజిక ఉద్యమం దేశం అంతటా విస్త రించి ఆయన్ను పీడిత జన భాంధవుడిని చేసిందన్నారు. పూలే 11 ఏప్రిల్ 1827 లో పూణేలో జన్మించారన్నారు. నాటి నుండి అణగారిన వర్గాల అభివృద్ధి కో సం అహర్నిశలు శ్రమించారని కొనియా డారు. సమసమాజ స్థాపన కోసం నిరం తరం తపిస్తూ అనారోగ్యంతో పూలే 28 నవంబర్ 1890లో మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం నాయకురాలు ఎద్దల బాలచంగమ్మ, బ్రహ్మణపల్లి రామచంద్ర, గంపల హెమంత్, తెలుగుదేశంపార్టీ నా యకులు బత్తిన ఆనంద్ యాదవ్, స య్యద్ లాల్ భాష,సిపిఐ నాయకులు తు మ్మల రాధాకృష్ణ, జ్యోతి చిన్నయ్య, బికె ఎంయు ఎం జయరామయ్య, సామాజిక సేవా నాయకులు మందపాటి శంకర య్య, కళాకారులు మోడి సుబ్బరాయుడు పాల్గొని నివాళులర్పించారు.

బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-జమ్మలమడుగు: బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరా వు పూలే అని ఆర్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య అన్నారు. శుక్రవారం జమ్మల మడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నందు జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పులామాల వేసి నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వరా లకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీ న వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభి వృద్ధి చెందుతాయని పూలే భావించారన్నా రు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అస మానతలు తొలగిపోతాయని భావించి మొ దట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతు రాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శశి, నాయక్ తేజ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి

విశాలాంధ్ర-బద్వేలు: మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా బద్వేల్ పట్టణం లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దళిత హక్కుల పోరాట సమితి కడప జిల్లా అధ్యక్షులు నాగ దాసరి ఇమ్మానుయేలు కార్యనిర్వాహక కార్యదర్శి పడిగే వెంకటరమణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్త్రీ విద్యా ప్రదాత బడుగు బలహీన వర్గాలు, శూద్రులకు దేశంలో మహోన్నత స్థానాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు పూలే అని వారు కొనియాడారు. దేశంలోని అంటరాని తనానికి వ్యతిరేకంగా స్త్రీలకు విద్య కోసం తన జీవితాంతం పాటుపడిన మహాత్ముడని ఆయన జయంతి సందర్భంగా దేశంలోని ప్రభుత్వాలు పూలే దంపతులకు భారతరత్న బిరుదుచ్చి ఆయనను గౌరవించాలని వారు కోరారు. జ్యోతిరావు పూలే దంపతుల ఆశ య సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములై దేశాభివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ కా ర్యక్రమంలో బద్వేల్ మండల డిహెచ్పిఎస్ నాయకులు సుధాకర్ ,రాజశేఖర్, బ్రహ్మ య్య, వెంకటేష్, వీరయ్య, హరి, బైటానికస్, ప్రసాద్, రామకృష్ణ, శ్రీపతి, శివ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మహాత్మ జ్యోతి రావు పూలే గారి జయంతి సందర్భంగా కడప నగరంలోని పాత బస్టాండ్ కూడలి నందు గల ఆయన కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కడప నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, వైఎస్ఆర్సిపి వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజద్ భాష, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంఘిక సమానత్వం, సామాజిక న్యాయం అంటూఆలోచించి ప్రభోధించి దళిత వర్గాలను, బలహీన వర్గాలను జాగృతం చేసిన క్రియాశీలి అని కొనియాడారు. మానవ హక్కుల కోసం పోరాటం నడిపిన విప్లవకారుడు జ్యోతిరావు పూలే. అన్నారు. భారతీయులం తా ఒకటే వారంతా సమానమే అనే భావనకు ఆద్యుడు ఆయన. విద్య అనేది మానవుడికి జ్ఞానద్వారాన్ని తెరుస్తుందని గ్రహించి నిమ్నవర్గాలకు సమాజంలో అట్టడుగునపడి ఉన్న వర్గాలకు జ్ఞాన జ్యోతి చూపాడన్నారు. శతాబ్దాలుగా తమకంటూ ఒక ప్రతిష్ఠా త్మకమైన పరిధిని ఏర్పాటు చేసుకొని సమాజంపై పెత్తనం చెలాయి

స్తున్న ఆధిపత్య వర్గాలతో ఆయన ఒంటరిగా నిజాయితీగా పోరా డాడి నాయకుడు పూలే అన్నారు. జ్యోతిరావు పూలే సామాజిక విప్లవోద్యమ పిత. సమాజంలో నిమ్న జాతులు, స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో ఎలా అణిచి వేయబడు తున్నారో చూసి వారిని ప్రభోధించి వారికి ప్రతిఘటన మార్గం చూపాడన్నారు. భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై జ్యోతిరావు పూలే సిద్ధాంతాల ప్రభావం చాలానే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జీలు అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాలు ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

చౌకబియ్యం పంపిణీపై రగడ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక నగర పం చాయతీ పరిధి పోలీసుస్టేషన్ వెనుక ప్రాం తంలో శుక్రవారం రేషన్ డీలర్లు × ఎండీ యూ ఆపరేటర్ల మధ్య వాగ్వివాదం జరిగిం ది. బియ్యం పంపిణీ చేయకుండా దోచుకుం టున్నారని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఘర్షణకు దిగారు. కొందరు డీలర్లు బియ్యాన్ని అమ్ముకుంటున్నారని ఎం డీయూ ఆపరేటర్ సులేమాన్ ఆరోపించారు. కొందరు డీలర్లే రేషన్ బస్తాలను బయట విక్రయిస్తున్నారని స్వయంగా ఆపరేటర్లు డీలర్ల వద్ద బియ్యం బస్తాలు కొనుగోలు చేస్తున్నట్లు ఆపరేటర్ ఆరోపణలు గుప్పిం చారు. దీంతో అక్కడికి వచ్చిన కొందరు డీలర్లు ఆగ్రహం వ్యక్తంచేస్తూ తాము బియ్యం అమ్ముకుంటున్నట్లు నిరూపించాలని ప్రశ్నించారు. ఇటీవల పట్టణంలో ప్రజాపం పిణీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉందన్న ఆరోప ణలు బలంగా వినిపిస్తున్నాయి. తాజా ఘట న రుజువుచేసినట్లయింది. ఇప్పటికైనా అధి కారులు పేద ప్రజలకు బియ్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వంట గ్యాస్ సిలిండర్‌కు వర్ధంతి జరిపిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-వేంపల్లి: కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్‌పై సిలిండర్‌కు 50 రూపాయలు పెంచినందుకు నిరసనగా శుక్రవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు వంట గ్యాస్ సిలిండర్ కు వర్ధంతి జరిపారు. ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి వంట గ్యాస్ ధర పెంచడం పరిపాటి యిందన్నారు. ఒక్కో సిలిండర్‌పై 2020న రూ. రు 50, 15-12-202నరు 50, 4-2-2021న. రు 25, 14-2-2021న రు 50, 24-2-2021 ఇలా చెప్పుకుంటూ పోతే ఇప్పటి వరకు పెరిగాయన్నారు. మోడీ గారూ అచ్చే దిన్ అంటే ధరలు పెంచడమా?సబ్ కా వికాస్ అంటే ఇదేనా? కాంగ్రెస్ పాలనలో 2014 మే లో వంట గ్యాస్ సిలిండర్ ధర రూ 410 వుండేది.

బిజెపి పాలనలో రు 853. గృహిణులు వంట గది లోకి పోవాలన్నా,గ్యాస్ స్టవ్ వెలిగించాలన్నా భయపడి పోతున్నారు. కలకంట కన్నీరొలికిన సిరి ఇంట నుండ నొల్లదు సుమతీ అన్నారు బద్దెన మహాకవి. పదేపదే మహిళల కంట కన్నీరు ఒలికించడం ప్రధానికి మంచిది కాదన్నారు. ఎంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించు కోవాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.పెట్రోల్, డీజిల్ ధరలు కూడా దేశం లోని అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్ర ప్రదేశ్ లోనేఎక్కువగా వుండడం గర్హనీయమన్నారు. పెట్రోల్ ధరలు లీటరుకు ఆంధ్ర ప్రదేశ్‌లో రు.111, తమిళ్‌నాడులో రు.102, కర్నాటకలో రు.102, డీజల్ ధరలు లీటరుకు ఏపీ లోరు 99.61 తమిళ్‌నాడులో రు.94.24, కర్నాటకలో రు.87.89.దీనికి కారణం వాట్,అదనపు వాట్,రోడ్ సెస్.మన రాష్ట్రంలో వాట్ పెట్రోల్‌పై 33శాతం, డీజల్‌పై 22.25శాతం. దేశంలోనే అత్యధికమన్నారు. పెట్రోల్, డీజిల్‌పై వాట్ తగ్గించాలని, అదనపు వాట్ ఉప సంహరించుకోవాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

చేబ్రోలు కిరణ్ అరెస్టు మంచి పరిణామం

అనుచిత వ్యాఖ్యలు చేసిన టిడిపి నేత చేబ్రోలు కిరణ్ పై కేసుపెట్టడం, అరెస్టు చేయడం, పార్టీ నుంచి సస్పెండ్ చేయడం మంచి పరిణామం. ఏ పార్టీ వారు అనుచితంగా ప్రవర్తించినా ఆ పార్టీ వారు వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రభువం చట్టపరమైన చర్యలు చేపట్టాలి. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయపేట మండలశాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, పెండ్లిమర్రీ మండలశాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా, డాక్టర్ సుబ్రమణ్యం, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, నాగరాజు, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనాభా ఐదొందల మంది., కానీ కనీసం బస్ షెల్టర్ కూడా లేదు.!

విశాలాంధ్ర-లింగాల: కడప జిల్లాలోని లింగాల పంచాయతీ పరిధిలోని ఎగువ లింగాల ఎస్సీ కాలనీ వాసులు తరచూ ప్రయాణం చేసేటప్పుడు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కాలనీలో మొత్తం 99కుటుంబాలు నివాసం ఉంటుండగా, మొత్తం 318 మంది ఓటర్లు ఉన్నారు. సుమారు 500 మందికి పైగా జనాభా ఉంది వీరందరూ దాదాపుగా దినసరి వ్యవసాయ కూలీలు, రోజుకి రోజు వేతనాలపై ఆధారపడి బతికే వారు. వీరు తరచూ ప్రయాణాలు చేయాల్సిన అవసరం వచ్చినప్పుడు పాత పోలీస్ స్టేషన్ వద్ద నుంచి రాకపోకలు సాగిస్తారు. ఒక వైపు పులివెందుల మరోవైపు అనంతపురం వెళ్లాల్సిన ప్రయాణికులు ఇదే బస్ స్టాప్‌ను ఆధారపడతారు. అయితే సమస్య ఏమిటంటే అక్కడ బస్ షెల్టర్ లేదు. ఎండావాన గాలిలో ప్రయాణికులు బస్ కోసం ఎదురుచూస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలు మరింత తీవ్రంగా బాధపడుతున్నారు. ఇది ఒక్క ఎస్సీ కాలనీ వాసులకే కాదు, ఎగువ లింగాలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు కూడా ప్రతిరోజూ ఇదే ప్రదేశం నుంచే బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. కానీ షెల్టర్ లేకపోవడం వల్ల వారంతా కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవేళ ఏ బస్సు ఆలస్యంగా వచ్చినా ఇక్కడ నిలవడానికి అవకాశం లేక, కింద కూర్చోవడానికి చోటు లేక, ప్రయాణికులు ఎండలో నిలబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి. అంతే కాదు, పలు సందర్భాల్లో బస్సులు ఆగకుండా వెళ్లిపోయిన సందర్భాలు కూడా కోకొల్లలుగా ఉన్నాయి. ప్రయాణికులు కనబడకపోవడం, లేదా షెల్టర్ లేకపోవడం వల్ల డ్రైవర్లు బస్సు ఆపకుండా వెళ్లిపోతున్నారు. దీని ప్రభావం ప్రజలపై తీవ్రంగా పడుతోంది. విద్యార్థులు కాలేజీలకు ఆలస్యంగా వెళుతున్నారు, వేతనదారులు పని కోల్పోతున్నారు. ఎప్పటినుంచో పాత పోలీస్ స్టేషన్ ప్రాంతాన్ని బస్ స్టాప్‌గా వాడుతూనే ఉన్నారు. అయినా కూడా ఇంతవరకూ అక్కడ కనీసం ఒక షెల్టర్ కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారులు తీసుకుంటున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. ఎండలకు, వానలకు తాళలేక మేము ఎన్ని రోజులు ఇలా బస్సు కోసం నిలబడాలి? కనీసం ఒక్క బస్ షెల్టర్ అయినా ఏర్పాటు చేయండి.” అని ప్రజలు వేడుకుంటున్నారు.

ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-యర్రగుంట్ల: పురపాలిక పరిధిలో ప్రజా ప్రయోజన పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కమీషనర్ శేషఫణి తెలిపారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి మున్సిపల్ కమీషనర్ల సదస్సులో పాల్గొని వచ్చిన శేషఫణి శుక్రవారం అక్కడ జరిగిన సమావేశపు అంశాలను వివరిం చారు. సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థతో సంబంధం లేకుండా నిధుల వ్యయంపై కమీషనర్లకు పూర్తి స్వేచ్ఛ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ప్రజల నుండి వసూలు చేసే పన్నుల రాబడిని వారి అవసరాలకే ఖర్చు చేసే ప్రత్యేక ఉత్తర్వులు రానున్నాయని కమీషనర్ వివరించారు. ఇకపై పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి వాటికి 70శాతం మేర ఖర్చు చేయాల్సి ఉంటుందని కమీషనర్ గుర్తుచేశారు. మరో 30శాతం నిధులు రోడ్లు, ఇతరత్రా వాటికి ఖర్చు చేయడం జరుగుతుందని శేషఫణి అన్నారు. నిధుల ఖర్చు అంశం లో ప్రభుత్వ ఆదేశాలు, స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచనల మేరకు వ్యవహరిస్తామని కమీషనర్ స్పష్టం చేశారు.

లింగవివక్షత నిర్మూలన చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-తొండూరు: మండలంలోని ఇనగలూరు గ్రామం 2వ అంగన్వాడీ కేంద్రంలో లింగ వివక్షత నిర్మూలన చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్‌ఎడ్యుకేటర్ మల్లయ్య మాట్లాడుతూ ఆడ, మగ మధ్య లింగ వివక్షత సమాజ శ్రేయస్సు కు మంచిది కాదని ,ఆడ పిల్లల పై లింగ వివక్షత దుర్మార్గమని, స్కానింగ్ ద్వారా ఆడ పిల్ల అని తెలుసుకొని భ్రూణ హత్యలకు పాల్పడటం “గర్భస్థ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల ప్రక్రియ నిషేధ చట్టం 1994 ప్రకారము నేరమని తెలిపారు. ఆడ అయిన మగ అయిన ఇద్దరు సమానమనే విషయాన్ని దంపతులు, సమాజం గుర్తించి సమాన విద్య, సమాన అవకాశాలు కల్పిస్తే ఆడ పిల్లలు కూడా మగ పిల్లల లాగ వృద్ధి చెందుతారని తెలిపారు. అక్రమ భ్రూణ హత్యలు ప్రోత్సహించిన వారికి, చేయించుకున్న వారికి, చేసిన వారికి 3సంవత్సరాల జైలు శిక్ష,10వేల రూపాయల జరిమానా విధించ బడును. అదే రెండ సారి చేసిన యెడల 5సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విడించబడును. గర్భస్రావం చేసి వైద్యుడి వైద్య పట్టా పూర్తిగా రద్దు చేయబడును. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తించుకొని లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మించడంలో క్రియా శీలక పాత్ర పోషించి ఆడ పిల్లల మనుగడను ప్రోత్సహించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్. ఓ శిరీష ,సచివాలయం ఆరోగ్య మిత్ర గౌరీ,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పించే స్థాయికి చేరుకోవాలి: వీసీ సుదర్శన్

విశాలాంధ్ర-పులివెందుల: ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగం సాధించేడమే కాకుండా ఉద్యోగాలు ఇప్పించేస్థాయికి చేరుకోవాలని అనంతపుర జెఎన్‌టియు వైస్ చాన్సలర్ ఆచార్య సుదర్శన్ అన్నారు. స్థానిక జెఎన్‌టియులో శుక్రవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వీయ అభ్యసన అవగాహన, నైపుణ్యాభివృద్ధి గోల్ సెట్టింగ్, అకడమిక్ క్రెడిట్ డిపాజిట్ స్కీం, మల్టీ డిసిప్లినరీ, ఇంటర్ డిసిప్లినరీ, సాంకేతికత, వ్యాల్యూ ఆడెడ్ కోర్సులపై సవివరంగా అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగం సంపాదించడమే గాక ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవాలని విద్యార్థులు సబ్జెక్టు విషయాల మీదనే కాక సాంకేతిక నైపుణ్యత, విలువలు, విద్యా సృజనాత్మకతతో కళాశాల యూనివర్సిటీని రాష్ట్ర, దేశ స్థాయిలో, వివిధ రంగాలలో నైపుణ్యాభివృద్ధిని సంపాదించి కళాశాలను పతాక స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ప్రిన్సిపల్ ఆచార్య డి.విష్ణువర్ధన్ కళాశాల వార్షిక

అభివృద్ధి, విద్యా రంగాలలో సాధించిన ప్రగతిని వివరించారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య కే.శేషమహేశ్వరమ్మ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020లో విద్యా ఆవశ్యకతను తద్వారా సాధించదగిన ప్రగతిని వివరించారు. స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ ఏ.దామోదర్ రెడ్డి విద్యార్థులు క్రీడా రంగాలలో సాధించిన ప్రగతిని వివరించారు. కళాశాల అకాడమిక్ మెరిట్ అవార్డులను, క్రీడా అవార్డులను విజేతలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేత్ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి రూ.లక్ష విలువైన సామాగ్రి వితరణ

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల పరిధిలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమానికి ఎస్ ఎం ఎస్ కంపెనీ (యురేనియం ప్రాజెక్టు) సుమారు లక్ష రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు, బీరువా, మంచాలు సామాగ్రిని శుక్రవారం సీఈఓ ఖలీల్ సౌదాగర్ అందజేశారు. కార్యక్రమంలో డి జి ఎం హెచ్ ఆర్ ఆకుల సురేష్, ఆశ్రమం యజమాని మూలి కిరణ్ కుమార్ రెడ్డి, కేర్ టేకర్ రసూల్, ఎస్ ఎం ఎస్ కంపెనీ యాజమాన్యం పాల్గొన్నారు.

డబుల్ ధమాకా ఆఫర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: నగర పంచాయతీ ప్రజలకు ప్రభుత్వం పన్నుల చెల్లింపులో మరో అవకాశం కల్పించిందని కమీషనర్ శేషఫణి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలు వచ్చే దఫా చెల్లించిన ఎడల 50శాతం వడ్డీ మాఫీ అవకాశాన్ని ఈ నెల 30వ తేదీ వరకు కల్పించిందని వివరించారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి, రెండవ అర్థ సంవత్సర ఆస్తిపన్ను ఏకమొత్తంగా చెల్లించినట్లయితే 5శాతం రాయితీ అవకాశం ఈ నెలాఖరు వరకు ఉందని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ శేషఫణి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: నగర పంచాయతీ పరిధిలో నేటి శనివారం ముద్దనూరు రోడ్డు, కడప రోడ్డు, వేంపల్లె రోడ్డు, రాణివనం, వినాయకనగర్, సుందరయ్యా నగర్, ప్రొద్దుటూరు రోడ్డు, ఎస్టేట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రియదర్శన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తు న్నామని ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బద్వేల్ ఆంజనేయ నగర్‌లో పట్టుబడిన రేషన్ బియ్యం

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణంలోని ఆంజనేయ నగర్ లో ఎన్ఫోర్స్ మెంట్ శివ శంకర్ టీం ఆధ్వర్యంలో 2547 కేజీలు స్టోర్ బియ్యంని విజిలెన్స్ సిఐ శివన్న, ఎన్ఫోర్స్ మెంట్ శివశంకర్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకొనినిందితులను బద్వేల్ అర్బన్ స్టేషన్లో కేసు నమోదు. చేసి నిందితులు ఇద్దరు వ్యక్తులు ను 1.ఒకరు కందుకూరి నారాయణమూర్తి.2. మేడ నరసింహారావు. గా గుర్తించిపట్టుబడిన బియ్యాన్ని గోడౌన్ కి తరలించారు.

వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలి: ఆవాజ్

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ పట్టణం నందు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి.చాంద్ బాషా, బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అబ్దుల్ సత్తార్, అన్వర్ భాషలు ,మాట్లాడుతూ కేంద్రంలో ని బి జె పి.ఎన్ డి ఏ ప్రభుత్వాలు ఏప్రిల్ 5 తేదీన అర్ధరాత్రి వక్ఫ్ సవరణ చట్టంకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు కొన్ని రాజకీయ పార్టీలు ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రజా సంఘాలు సుప్రీంకోర్టుకు ఆశ్రయించడం సుప్రీంకోర్టు ఈ కేసును విచారించుటకు అంగీకారం తెలిపింది. నరేంద్ర మోడీ ముస్లింలకు న్యాయం చేస్తానని మాయ మాటలు చెబుతున్నారు. ఈ చట్టం ముస్లింలకు నష్టమే తప్ప లాభం లేదు. భారతదేశంలో అతిపెద్ద భూములున్న సంస్థలు మూడు ఉన్నవి ఒకటి మిలటరీ భూములు రెండవది రైల్వే రంగం మూడవది వక్ఫ్ బోర్డు ఆస్తులు,పై ఆస్తులు మోడీ గారు కార్పొరేట్ సంస్థకు ఇవ్వడానికి ఎప్పుడో కట్టబెట్టారు.బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని, భారతదేశాన్ని దేశ ప్రజాస్వామ్యాన్ని చిరచరాస్తులు ఐక్యతను లౌకిక విధానాలను ప్రేమించి గౌరవించే భరతమాత సేవ చేసే బిడ్డలందరును ఐక్యపరిచి నల్ల చట్టాలు వ్యతిరేకంగా పోరాటాలకై ప్రయత్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు కరిముల్లా, హసన్, ముస్తకిం, షరీఫ్, రసూల్, షంషేర్, ఇబ్రహీం, హబీబ్, మస్తాన్, మెహబూబ్ భాష, ఆయూబ్, నాగూర్, ఖలీల్, పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే

ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం మహిళల విద్యకోసం జీవితాన్నే ధారపోసిన స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. జ్యోతీరావు పూలే 198వ జయంతి సంధర్బంగా పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే జయంతి కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం జరిగిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన వ్యక్తిగా,గొప్ప సంఘ సంస్కర్తగా పూలే చరిత్రలో నిలిచిపోయారన్నారు. జీవితాన్ని, కుటుంబాన్ని సమాజం కోసం ధారపోసిన త్యాగధనుడు అయిన పూలేను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియస్ రాష్ట్రకమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం, మండల ప్రధాన బాధ్యులు పుల్లయ్య, జయరామిరెడ్డి, భాష, సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి, కస్తూరి శ్రీనివాసులు, మూల రామక్రిష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పూలుకుంట పంచాయతీ రెడ్డివారిపల్లెలో శుక్రవారం శ్రీకోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం కడు రమణీయంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని వేద పండితులు సుబ్రహ్మణ్యం శర్మ, కుమార శర్మలచే రాములోరి కళ్యాణం నిర్వహించారు. పుచ్చ ఓబుల్ నరసింహారెడ్డి దంపతులు రాములోరికి పట్టు వస్త్రాలు ఇతర సామగ్రిని అందజేశారు. ఈ కళ్యాణోత్సవములో గ్రామస్తులందరూ విరివిగా పాల్గొనడం జరిగింది. భక్తాదులు సాములోరికి కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంపతులు పార్థసారరెడ్డి సులోచనమ్మ, హరినాథ్ రెడ్డి, మొరార్జీ, కొండారెడ్డి,గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేద మైనార్టీలందరికీ ప్రభుత్వ పథకాలు : మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పేద మైనార్టీలందరికీ రేషన్ కార్డులు, ఇల్లు, పెన్షన్ లు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణం, పాత రాయచోటిలోని పాత ఈద్గా నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరుకు మోటార్ బిగించి ఈద్గాలో నీటి సమస్య పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో కెల్లా రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువ మంది మైనార్టీ సోదరులు నివసిస్తున్నారని ఇలాంటి మన రాయచోటి నియోజకవర్గంలోని మైనార్టీలందరికీ ప్రభుత్వపరంగా అందాల్సిన పథకాలన్నీ వారి ముంగిటకు తీసుకెళ్లి మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అతి పురాతనమైన ఈద్గా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. రాయచోటి పట్టణంలో 75 నుంచి 80 శాతం మంది ముస్లింలు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని అలాంటి వారందరికీ ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలన్నీ వారికి అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో అర్హులైన పేదలకు ఎవరికి ఇల్లు దక్కలేదని నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రతి ఒక్కరు ఇల్లు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిజమైన పేదలందరికీ ఈ ప్రభుత్వంలో ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రేషన్ కార్డుల సమస్య కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. చిన్నమండెం హెడ్ క్వార్టర్ నందు ఉన్న పాత మసీదు నందు చిన్న ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు వచ్చే మే, జూన్ మాసంలో శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రాయచోటి నియోజకవర్గంలోని హిందూ, ముస్లింలు కలిసిమెలిసి జీవించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. అనంతరం ఈద్గానందు మంత్రి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సుండుపల్లె: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్బంగా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కళ్ళే రెడ్డప్ప ఆదేశాలతో చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి శివరాం నాయుడు, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,ఐటీడీపీ ఛాంపియన్ యల్వి రమణ బిసి మండల అధ్యక్షులు బెల్లాల రమణ, రామమోహన్, సుబ్బారాము,లు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్ది విద్య ఒక్కటే అని అందరికీ విద్య అందేలా కృషిచేసిన మహనీయుడు, మహాత్ముడు తత్వవేత్త, సంఘ సంస్కర్త, సామాజిక అసమానతలు తొలగించి బడుగు బలహీన వర్గాల ఆశాజోతి పేద, మధ్యతరగతి జీవితాలలో వెలుగును నింపిన మహనుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంగిరి సురేష్, బాలయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుర్రం స్వారీ చేస్తున్న యువకుడు

విశాలాంధ్ర-ముద్దనూరు: సాధారణంగా యువత కార్ లేదా బైక్ నడపాలని ఇష్టపడుతుంటారు. కానీ యామవరం గ్రామమానికి చెందిన కుశలు అనే యువకుడు విన్నూతంగా గుర్రం స్వారీ చేస్తున్నాడు. గత రెండు సవంత్సరాలుగా గుర్రం స్వారీ చేస్తున్నానని, గుర్రం స్వారీ అంటే ఎంతో ఇష్టమని తెలిపారు.కార్ లేదా బైక్ నడపడం వలన కాలుష్యమవుతుందని పైగా పెట్రోల్, డీజల్ అవసరం లేకుండా ఎంతో సంతోషంగా తిరుగుతున్నానని తెలిపారు.

ప్రతి ఒక్కరికి సర్వే చేయాలి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మండలం అనంతరాజపురం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం నందు శుక్రవారం జరుగు ఆరోగ్య కార్యక్రమమైన ప్రధానమంత్రి జనని యోజన సంక్రమణ సంక్రమణ వ్యాధులు సర్వే రాష్ట్రీయ బాలుర సురక్ష కార్యక్రమము, ఫ్రైడే డ్రై డే పర్యేక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన ప్రతి వ్యక్తికి సంక్రమణ అసంక్రమణ వ్యాధులకు పరీక్షలు జరిపి అనారోగ్య అనగా బీపీ,షుగర్,క్యాన్సర్ సంబంధించిన లక్షణాలు ఉన్నట్లయితే పై అధికారులకు తెలియజేసి సరైన సమయంలో వైద్యము అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శిరీష ఏఎన్ఎం శ్రీవాణి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మరమ్మతులు కారణంగా విద్యుత్ కోత - ఎఇఇ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: విద్యుత్ శాఖ ఎడిఇ ఎం భాస్కరరావు ఆదేశాల మేరకు టౌన్ కు సంబంధించిన 33/11 కెవి కోడూరు మామిడి కాయల యార్డు సమీపంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్లు కు, ట్రాన్స్ ఫార్మర్ లకు మరమ్మతులు కారణంగా టౌన్ లో నేడు శనివారం ఉదయం 8 గంటల నుండి 2 గంటల వరకు 6 గంటలు విద్యుత్ కోత ఉంటుంది, విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని విద్యుత్ శాఖ ఎఇఇ ఎస్ సుబ్రమణ్యం కోరారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు పట్టణం మరియు మండలంలో శనివారం ఉదయం 07:00గంటల నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు 05గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జమ్మల మడుగు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రాజగోపాల్ జమ్మలమడుగు పట్టణం లోని ఎస్ఎస్ -1 మరమ్మతులు కారణంగా విద్యుత్ అంతరాయం కలుగు తుందని వ్యాపారస్తులు, రైతులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించాలన్నారు

జాబ్ మేళాలోమార్గదర్శి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- పీలేరు: శుక్రవారం పీలేరు లోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న మార్గదర్శి డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్ మేళాలో ఆ కళాశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని మార్గదర్శి డిగ్రీ కళాశాలకరస్పాండెంట్ కె.నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూమార్గదర్శి డిగ్రీ కళాశాల, పీలేరు నందు ప్రాంగణ నియామకాలను ప్రముఖ కంపెనీలైన మారుతి సుజుకి, జపాన్ కంపెనీ డైకాన్ మరియు అల్ట్రస్ట్ నందు 92 మంది విద్యార్థులు హాజరు కాగా 38 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె. నాగార్జున రెడ్డి, ప్రిన్సిపాల్. చంద్రశేఖర్ నాయుడు, డైరెక్టర్లు . లోకేశ్వర రెడ్డి, . చంద్రశేఖర్, సుధానంద రెడ్డి, జనార్ధన రెడ్డి అభినందించారు.

ఏపీ మోడల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఈనెల 21న

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈనెల 20వ తేదీన పరీక్ష నిర్వహించాల్సి ఉండగా 20వ తేదీ పండగ ఉండగా 21 తేదీకి మార్పు చేసినట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ఈనెల 21న సోమవారం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

ఘనంగా సాయినాధునికి పూజలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శిరిడి సాయిబాబాకి గురు పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చుట్టూ ఉన్న ప్రాంతాల వారికి శిరిడీ సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కోఆప్షన్ మెంబర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పులివెందుల : పులివెందులలో శుక్రవారం మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి జన్మదిన వేడుకలు నాయకులు వెంకటనాథ రెడ్డి ఆధ్వర్యంలో జరిపారు. ఈ జన్మ దిన వేడుకలకు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , వైసీపీ పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అందరికి మంచివాడుగా ఉంటూ అందరినీ పలకరించే మంచి స్వభావం గల వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు వేణు యాదవ్, జయకుమార్ యాదవ్,పట్టణ కార్యదర్శి భాస్కర్ రెడ్డి ,రవి,పద్మనాభ రెడ్డి,మనోహర్ రెడ్డి,రమేష్ ,వైసీపీ నాయకులు హరి,ప్రశాంత్, రాజా, రాము ,పవన్ మొదలగు వారు పాల్గొన్నారు

జనసేన నాయకులకు స్వాగతం పలికిన తుంగ రమణయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన పార్టీ నాయకులు సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్ జనసేన నాయకులు రత్నం ను శుక్రవారం జిల్లాకు వచ్చిన నాయకులను జనసేన జిల్లా నాయకుడు తుంగ రమణయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుంగ రమణయ్య మాట్లాడుతూ. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఒంటిమిట్ట కోదండ రామస్వామి కళ్యాణానికి విచ్చేసిన మా నాయకులకు స్వాగతం పలికాను అన్నారు. శ్రీరాముల వారి కళ్యాణానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా కళ్యాణానికి మా నాయకులు రావడం పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మా నాయకులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వంతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వమైన బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీల కలయికతో ముందుకెళతామని తెలిపారు. మా నాయకులు తోట సుధీర్ వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో మీరందరూ కష్టపడి పని చేయాలని తెలిపారు అన్నారు అయితే కూటమి ప్రభుత్వంలో వారు చేస్తున్న కార్యకలాపాలలో జనసేనకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదంటూ ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో తోట సుమన్, తిరుమలశెట్టి సిద్ధార్థ, ఉప్పు గణేష్, శివ పాల్గొన్నారు.

ఆనంకు వేదపండితుల ఆశీర్వాచనం

విశాలాంధ్ర -అట్లూరు: ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి స్వాములవారి కల్యాణ మహొత్సవానికి విచ్చేసిన దేవాదాశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి బద్వేల్ మీదుగా ఒంటిమిట్టకు వెళుతూ మార్గమధ్యంలో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు యువ నాయకుడు టిడిపి సమన్వయకర్త రితిష్ రెడ్డి స్వగృహానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో పాటు టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డికి జిల్లా ఏసి మల్లికార్జున ప్రసాద్ ఆధ్వర్యంలో వేద పండితులు రమేష్ శర్మ, రాజస్వామి లు ఆశీర్వచనం చేశారు, అనంతరం ఒంటిమిట్టకు బయలుదేరిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెంట రితీష్ రెడ్డి తోపాటు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి , అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి నియోజవర్గంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

ఇష్టంగా చదివి అనుకున్నది సాధించాలి

కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇష్టంగా చదివి అనుకున్నది సాధించాలని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినిలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థినీలు, ఎన్‌సిసి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు తమ వంతు సహకారంగా విరాళం అందించినందుకు ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలకు 52 శాతం రిజర్వేషన్స్ కల్పించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ :మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా.. బహుజన్ సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అబ్బవరం యుగంధర్ అధ్యక్షతన బీసీ సమరభేరి అనే ధర్నా కార్యక్రమం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగింది,ఈ యొక్క బీసీ సమరభేరి ధర్నా కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బందెల గౌతమ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో 52 శాతం ఉన్నటువంటి బీసీ లకు 52 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.లేకుంటే ఇటువంటి ధర్నా కార్యక్రమాలు, నిరసన కార్యక్రమాలు ఎన్నో చేసి బీసీలకు 52 శాతం రిజర్వేషన్స్ కల్పించే దాకా బహుజన్ సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు, ఈ బీసీ సమరభేరి ధర్నా కార్యక్రమంలో బీసీ సంఘాలు, కుల సంఘాలు పాల్గొని బహుజన్ సమాజ్ పార్టీకి తన వంతు మద్దతు ప్రకటించారు, ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, ఇన్చార్జీలు మిద్దె పల్లె బాలాజీ, ఆంజనేయులు, వై రమణ, సెక్రటరీ నరసింహులు, జనరల్ సెక్రటరీ సోమశేఖర్ మరియు పట్టణ సీనియర్ న్యాయవాది హక్కుల సంఘం నాయకులు టీ ఈశ్వర్, బహుజన వాది రెడ్డి వరప్రసాద్ మల్లూరి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, సెక్రటరీ శ్రీనివాసులు, పట్టణ న్యాయవాది నాగ ముని, బీసీ నాయకులు నరసింహ చారి,, వడ్డెర విద్యావంతుల ఫోరం కన్వీనర్ జీవానందం, బీసీ నాయకులు జయరామయ్య, బీఎస్పీ రాజంపేట అసెంబ్లీ అధ్యక్షులు రామ్మోహన్, తంబళ్లపల్లె ఇన్చార్జ్ మల్లికార్జున్ పాల్గొన్నారు

ఆధునిక సమాజ రూపకర్త మహాత్మా జ్యోతిరావు పూలే

విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కడప వైవీయూ : మనిషిని మనిషిగా గుర్తించే సమాజం కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆధునిక సమాజ రూపకర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి ఉత్సవాలు యోగి వేమన విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆచార్య కేఎస్వీ కృష్ణారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు,ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాథ్ రెడ్డి, కుల సచివులు ఆచార్య పి. పద్మ, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ..1874 లోనే బాలిక విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసిన మహాత్మ పూలే ముందుచూపు గల గొప్ప దార్శనికుడని అన్నారు. సమాజంలోని మనందరం జ్యోతిబాపూలే వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. కుల సచివులు ఆచార్య పి.పద్మ, ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాథ రెడ్డి, అకడమిక్ డీన్ ఆచార్య ఏజీ దాము, హ్యూమానిటీస్ డీన్ ఆచార్య కె. గంగయ్యలు మాట్లాడుతూ పూలే సంఘ సేవకుడు, ఆలోచనాపరుడు, సంఘ సంస్కర్త అని కొనియాడారు.

ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన రితీష్ రెడ్డి

విశాలాంధ్ర - అట్లూరు: కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మహొత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కడప విమానాశ్రయంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త (ఇంచార్జ్) మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు యువ నాయకుడు రితిష్ రెడ్డి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. బద్వేల్ నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి సహా నియోజకవర్గం లోని7 మండలాల పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు,తదితర నాయకులు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకోవడం జరిగింది.

కూటమి ప్రభుత్వం మైనార్టీల మనోభావాలు దెబ్బతీసింది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వాక్స్ సవరణకు మద్దతు తెలిపి ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతీసిందని. కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్ బీర్ అన్నారు. శుక్రవారం నగరంలోని సెవెన్ రోడ్స్ సర్కిల్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వక్స్ సవరణ బిల్లును ఆమోదించినందుకు వ్యతిరేకంగా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ముస్లిం ఓట్లను దండుకొని వారి శ్రేయస్సును అభివృద్ధికి పాటుపడని అండగా నిలువని ప్రాంతీయ పార్టీలను నమ్మే పరిస్థితిలో ముస్లిం సోదరులు లేరని సవరణ బిల్లుకు కూటమి ప్రభుత్వం మద్దతు తెలిపి ముస్లింల మనోభావాలను దెబ్బ తీయడమే కాకుండా వారి ఆత్మ అభిమానాన్ని తూట్లు పొడిచారని ఆరోపించారు. ఇకపై ముస్లింల శ్రేయస్సును యావత్ ముస్లిం సమాజ అభివృద్ధికి పాటుపడే పార్టీని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ఆలింలు మత గురువులు వివిధ పార్టీ నాయకులు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం

విశాలాంధ్ర - సుండుపల్లె : బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పల్లకి పోదాం కార్యక్రమాన్ని బిజెపి పార్టీ మండల నాయకులు రమణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర పార్టీల ఆదేసాల మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద గజపతి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వీరు చుండుపల్లె మండలం లో ప్రభుత్వ ఆసుపత్రి ను, అలాగే అంగన్‌వాడీ కేంద్రాన్ని, ఎంపీపీ పాఠశాలతోపాటు కొందరు లబ్ధిదారులు ను అలాగే సచివాలయం సందర్శించి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేయడం జరిగింది. చుండుపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించారు అలాగే బిజి రాచపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, ఆయుష్మాన్ భారత్ కార్డు లు పంపిణీపై అధికారులు ను అడిగి తెలుసుకోవడం జరిగింది.

జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 189వ జయంతి వేడుకలను స్థానిక పూలే సర్కిల్ దగ్గర ఘణంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సంఘం నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణయ్య యాదవ్, గౌరవ సలహాదారులు నాగమల్ల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవానంద్, ఈడెం లక్ష్మినారాయణ, నాగమల్ల విశ్వప్రసాద్, లెక్చరర్ వెంకటరాముడులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు పూలే దంపతులని కొనియాడుతూ ఆనాటి సమాజంలో ఉన్నటువంటి సామాజిక అసమానతులు, కుల వివక్ష, అంట రానితనం, బాల్య వివాహాలు, సతీసహగమణము లాంటి అనేక సామాజిక రుగ్మతలపై నిరంతంర అలుపెరగని పోరాటం చేసి, సమాజాన్ని చైతన్య పరుస్తూ ఆనాటి సమాజానికి ముఖ్యంగా విద్య లేకపోవడం అన్ని అసమానతలకు ప్రధాన కారణమని భావించి పూలే దంతపులు పాఠశాలలు నిర్మించి ఆనాటి సమాజానికి విద్య యొక్క ప్రాధాన్యతను తెలియపరచి సమాజానికి విద్యతోపాటు, సామాజిక అసమానతలపైన ప్రజలకు చైతన్యం కల్పిస్తూ నాటి బహుజనుల స్థితిగతులపై సత్యశోధక్ సమాజ్ సంస్థను ప్రారంభించడం జరిగిందని అన్నారు. శూద్ర, అతిశూద్ర, ప్రజల జీవన స్థితిగుతులపైన గులాం గిరి అనే గ్రంధాన్ని రచించడం జరిగిందని, కావున సమాజం కోసం తమ జీవితాను త్యాగం చేసిన మహనీయులు పూలే దంపతులు అని నేటి బీసీ సమాజం వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో ముందుకు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం నాయకులు మేకల సుబ్బరామయ్య యాదవ్, పి.సుబ్బరాజు, మాడిశెట్టి ప్రతాప్, దొంతా రామయ్య గౌడ్, భాస్కర్ గౌడ్, సంగటి రవీంద్ర యాదవ్, పెద్దన్న యాదవ్, సారుకోళ్ల వెంకటరమణ యాదవ్, ఇల్లూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-మదనపల్లె: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లి మున్సిపల్ యూనియన్ రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి నూనె, సోపులు, పాదరక్షలు, విజయవాడ వరద సహాయ చర్యల కోసం మదనపల్లి మున్సిపాలిటీ నుండి 40 మంది మున్సిపల్ కార్మికులు విధుల కోసం పోయిన కార్మికులకి రెండు జతల బట్టలు కోసం పోరాటం నిర్వహిస్తే శుక్రవారం మదనపల్లి మున్సిపల్ కార్యాలయంలో గౌరవం మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి , వైస్ చైర్మన్ జింక చలపతిల చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులకి నూనె సోపులు చెప్పులు ఇవ్వడం జరిగింది .పారిశుద్ధ కార్మికులకి నూని, సోపులు, పాదరక్షకులు, అందజేయడంలో సహకరించిన మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఏఈ రూపేష్ కి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, వేణుగోపాల్ కి , ఎఫ్ వన్ గోపి కి పేరుపేరునా విప్లవ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లి ప్రధాన కార్యదర్శి నాగరాజు, పృధ్వీరాజ్, సంజీవ, ప్రసాద్, జానకి, ఓబులేష్, శంకర ప్రసాద్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ను ఢీకొన్న లారీ-డ్రైవర్‌కు గాయాలు

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల పరిధి లోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహ దారి నారాయణరెడ్డిపల్లె సచివాలయం సమీపంలో శుక్రవారం లారీ ట్రాక్టర్ ను ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ దేరంగుల నాగేంద్రకు గాయాల య్యాయి. పోలీసుల వివరాల మేరకు నారాయణరెడ్డి పల్లె గ్రామం ముద్దినేని వడ్డేపల్లికు చెందిన దేరంగుల నాగేంద్ర ట్రాలీతో ట్రాక్టర్ రాయచోటికి వెళుతుండగా పీలేరు వైపు నుంచి రాయచోటికి వస్తున్న లారీ వెనుక భాగంలో ఢీకొనడంతో ఇంజన్ లారీకి అడ్డుగా తిరిగింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ కు గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మిట్స్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (మిట్స్) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు ఐ సి టి అకాడమీ వారి ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ అజూర్ ఎంజినీర్ అసోసియేట్ అనే అంశం పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎస్ రాజలక్ష్మి, సీనియర్ డేటా సైంటిస్ట్, ట్రీడొ టెక్నాలిజీస్ ప్రైవేట్ లిమిటెడ్, వేలూరు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు మైక్రో సాఫ్ట్ అజూర్ లోని కాగ్నిటివ్ సర్వీసెస్, కంప్యూటర్ విజన్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, బాట్ సర్వీసెస్ మరియు మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలపై అవగాహన పొందారు. హ్యాండ్స్-ఆన్ సెషన్ల ద్వారా వారు ప్రత్యక్షంగా ప్రాజెక్టులు చేయడం ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని పొందవచ్చున్నారు . పరిశ్రమలు మరియు పరిశోధనలను మార్చడంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ కు పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరించారు. ముక్యంగా హెల్త్‌కేర్ ఆధారిత డయాగ్నస్టిక్స్, ప్రిడిక్టివ్ హెల్త్‌కేర్ మరియు బయోఇన్ఫర్మేటిక్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్ - ప్రిడిక్టివ్ నిర్వహణ, ప్రాసెస్ ఆప్టిమైజేషన్ మరియు ఖర్చు తగ్గింపు, స్మార్ట్ సిటీలు ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ, పర్యావరణ పర్యవేక్షణ మరియు ఇంధన సామర్థ్యం, విద్య %ড% పరిశోధన - పరిశోధన మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడానికి విద్యారంగంలో యొక్క ఏకీకరణ, నైపుణ్య అభివృద్ధి %ড% కెరీర్ వృద్ధి - వేగంగా అభివృద్ధి చెందుతున్న %కా×% రంగంలో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడం వంటి అంశాలు ముక్యంగా ఈ కార్యక్రమం లో వివరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొనిన అధ్యాపకులకు సర్టిఫికేట్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ పద్మ , శాయిజ్ అహమద్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప భారతీయ సంఘ సంస్కర్త

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘసంస్కర్త అని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అన్నారు. అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘ సంస్కర్త అని, ఆయన 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. ఆయన దళితులు, మహిళల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడారు. ఈ రోజున ఆయన చేసిన గొప్ప కృషిని గుర్తుచేసుకోవడం మనందరి కర్తవ్యం అంటూ, ఇలాంటి మహానీయుల అడుగుజాడల్లో నడవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) యం.వెంకటాద్రి, ఏఓ బి.కృష్ణుడు, ఆర్ఐ, యం.పెద్దయ్య, సిసిఎస్ ఎస్ఐ రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ దప్పెళ్ల దేవదాసు మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.బీ సాగర్‌లు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 198వ జయంతి సంధర్భంగా మైదుకూరు రోడ్డులోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక కార్యకర్త మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, కుల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన జీవితాన్ని దారపోసిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని కొనిఆడారు. మనమందరం ఆయన మార్గంలో పయనించాలని పేర్కొన్నారు.

ఆర్తి హోమ్ ఉచిత విద్య వసతి కల్పన

విశాలాంధ్ర-సంబేపల్లె: ఇంటర్ విద్యార్థులకు కడప ఆర్తిహోమ్ ఆధ్వర్యంలో ఉచిత విద్య వసతి కల్పిస్తున్నట్లు ఆ సమస్త ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం మోటకట్ల, గున్నికుంట్ల, సంబేపల్లె జడ్పీ పాఠశాలలో ఉచిత విద్య వసతిపై వివరించారు. ఈ సందర్భంగా కరపత్రాలను గోడపత్రాలను ప్రధాన ఉపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు మనోహర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల శాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు ఆర్తి హెూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-సంబేపల్లె: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సత్య శోధక సమాజాన్ని స్థాపించి, సమాజంలో కులవ్యవస్థను, అంటరానితనమును నిర్మూలించడానికి తన జీవితం మొత్తాన్ని అంకితం చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చెముడూరు దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి మాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ స్త్రీలు చదువుకోవాలనీ, అప్పుడే వారి యొక్క స్థితిగతులు మారుతాయని విశ్వసించిన ఆయన తన భార్య అయిన సావిత్రి బాయి పూలేను బాగా చదివించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిని చేసి, స్త్రీ విద్య యొక్కప్రాధాన్యతను, గొప్పతనాన్ని ఆ రోజుల్లోనే ప్రపంచానికి చాటిన గొప్ప సామాజిక వేత్త జ్యోతీ రావు పూలే అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.